R-16

Code: 2201/BL

# Faculty of Commerce

## B.Com. I-Year, CBCS – II Semester Backlog Examinations, Dec/Jan 2019-20

(For All Streams of B.Com)

## PAPER: Financial Accounting-II

Time: 3 hours

Max Marks: 80

### Section-A

I. Answer any FIVE of the following questions (5x4=20 Marks)

1. Renewal of Bill of Exchange.

2. Rahul consigned costing Rs.26,000 to Kumar. The recurring and non-recurring expenses on the same amounted to Rs.5,000 and Rs.4,000 respectively. Kumar sold 3/4th of the goods for Rs.35, 000. Ascertain the value of unsold stock?

3. Memorandum Joint Venture Account

4. Difference between Single entry and Double entry

5. Actual expenses paid during the year Rs.32,500. From the following information calculate the amount to be shown in Income and Expenditure account for the year 2018.

| Particulars | Rs. |
|---|---|
| Prepaid expenses on 31.03.2017 | 3,000 |
| Prepaid expenses on 31.03.2018 | 4,000 |
| Outstanding expenses on 31.03.2017 | 4,500 |
| Outstanding expenses on 31.03.2018 | 5,000 |

6. Rajan maintains his books under single entry system. He gives you the following information

| Particulars | Rs. |
|---|---|
| Capital on 31.03.2017 | 15,200 |
| Capital on 31.03.2018 | 16,900 |
| Drawings made during April 2017 to March 2018 | 4,800 |
| Capital Introduced on August 1st 2017 | 2,000 |

Compute the profit made by Rajan.

7. From the following information prepare the statement of affairs and find the capital at the beginning. Stock Rs.20000; Sundry creditors Rs.30000; Furniture Rs.60000; Machinery Rs.80000; Overdraft Rs.10000; Debtors Rs.40000.

8. Distinguish between a trade bill and accommodation

**Section-B**

II. Answer the following questions (5x12=60 Marks)

9. (a) On 1st April 2017 Narayana sold goods to Ravi for Rs.6000 and drew upon him a bill at two months for the amount. Ravi accepted the bill and returned to Narayana. On due date, Ravi expressed his inability to honour the bill and offered to pay Rs.2000 in cash and to accept a new bill for the balance plus interest at 12% p.a. for three months. Narayana agreed to the proposal. On the due date, the new bill was honoured .Pass the necessary journal Entries on the books of both the parties.

(OR)

(b) On 1st July 2017 Sangeetha for mutual accommodation of herself and Sonali drew on the latter a bill of Rs.5000 payable 90days after sight(without grace). On the same date the bill is discounted with the bank @7.5% and half of the proceeds were remitted to Sonali on 02.07.2017.

On 3.7.2017 Sonali drew a bill on Sangeetha for Rs.2000 payable 90 days after sight (without grace). She discounted the bill with the bank @ 10% and remitted half the proceeds to Sangeetha on the same day.

Sonali became bankrupt on 10.09.2017 and only 50% was received by Sangeetha on 23.09.2017 as the first and final dividend from his estate. Pass necessary journal entries in the books of Sangeetha and the account of Sonali

10. (a) Rajender of Khammam consigned 10000 cases of goods (cost Rs.30000) to Rajesh of Medak on 1st April 2017, charging him a proforma invoice price to show a profit of 25% on sales. Rajender has paid on the same date Rs.2800 towards freight etc. During the half year ending 30th September Rajesh incurred expenses of Rs.1200 and reported sale of 8000 cases for Rs.32000. Rajesh is entitled to 5% commission on sales. Pass journal entries in the books of Rajender.

(OR)

(b) On 1st April 2017, Mahesh of Warangal consigned 2000 k.g's of tea costing Rs.60 per k.g to Mano of Nizamabad. Mahesh incurred the following expenses. Freight – Rs.2000; Insurance – Rs.400; Sundry expenses – Rs.600; During the year Mano incurred the following expenses. Carraige-Rs.1000; Godown rent Rs.500; salesman salary –Rs.600;

On 1st December Mano sold 1200 K.g's of tea for cash at a profit of 25% on sales. On 15th December Mano returned 150 K.g's of tea of poor quality and paid return freight of Rs.250. out of the remaining 200 k.g's being partially damaged was valued 30% less than cost. Mano charged 5% commission on sales and settled his account on 31st December. You are required to show a).Consignment Account b). Mano's Account c). Goods sent on consignment A/C in the books of Mahesh.

11. (a) Rajeev of Hyderabad and Kumar of Kolkata entered into a joint venture for sending cotton bales to Bombay for sale. Rajeev sent bales of Rs.30000 and spent Rs.1500 for railway freight and Rs.1575 for sundry expenses. Kumar sent bales of Rs. 20750 and spent Rs.1200 for freight and insurance, Rs.200 for dock dues, Rs.500 for Excise and Rs.500 for other expenses. Rajeev gave Rs.6000 to Kumar as advance in connection with joint venture. Kumar received Rs.80000 from Vijay for sale of bales which were sent to him in Bombay. Kumar paid the amount due to Rajeev by Bank draft. Open the necessary accounts in the books of Rajeev and Kumar.

(OR)

(b) Ramesh and Suresh enter into a joint venture to deal with real estate and opened a joint bank account to which Ramesh Contributed Rs.40, 000 and Suresh contributed Rs.20,000. They agree to share profits and losses in the ratio of their contributions. They purchased a plot of land measuring 5000 Sq. yards for Rs.50000. it was decided to sell the land in smaller plots and plan was prepared at a cost of Rs.1200. In that said plan 20% of area of land was left for roads and remaining land was divided and sold for Rs.87500.

Expenses incurred in connection with the plot are registration expenses Rs.4000, stamp duty Rs.400 and other expenses Rs.1000. Allow 2% on sale proceeds as commission to Ramesh. Prepare necessary Ledger Accounts.

12. (a) A trader keeps his books by single entry system. The following are the cash transactions for the year 2017-18

| Transactions during the year | Rs. |
|---|---|
| Cash received from the debtors | 64,000 |
| Additional capital brought on 1.10.2017 | 8,000 |
| Loan taken from Rahul on 1.7.2017 @ 16% | 10,500 |
| Payments to creditors | 57,700 |
| General charges | 3,900 |
| Salaries | 3,000 |
| Drawings | 4,000 |
| Deposited into Bank | 50,000 |
| Withdrawn from the Bank | 36,000 |

**Balances on 1.4.2017:**

| | | | |
|---|---|---|---|
| Debtors | - Rs.15,300 | Creditors | - Rs.11,500 |
| Overdraft | - Rs.8,000 | Buildings | - Rs.42,500 |
| Stock | - Rs.21,800 | Cash balance –Rs.600 | |

**Balances on 31.3.2018:**

| | | | |
|---|---|---|---|
| Debtors | - Rs.16,000 | | |
| Creditors | - Rs.11,000 | Stock | - Rs.26,000 |

Depreciate Buildings by 5%, Provide interest on Rahul's Loan.

Prepare Trading and Profit & Loss Account for the year ending 31st March 2018 and Balance sheet on the date.

(OR)

(b) A retailer keeps his books under single entry system. Supplied the following information to prepare statement of profit and loss and revised statement of affairs as on 31.3.2018.

| Particulars | 1.4.2017 | 31.3.2018 |
|---|---|---|
| Stock | 16,700 | 18,500 |
| Creditors | 15,400 | 14,000 |
| Debtors | 11,200 | 10,500 |
| Cash | 250 | 1,200 |
| Bank Overdraft | 20,200 | 19,400 |
| Bills Receivable | 15,050 | 14,200 |
| Furniture | 1,500 | 1,500 |
| Machinery | 1,900 | 1,900 |

The drawings during the year amounted to Rs.2,600. Depreciate Furniture by 10%, write off Rs.300 from Machinery. Debtors include Rs.500 bad debts. Make provision for doubtful debts at 5% on debtors.

13. (a) The following is the Income and Expenditure account of Hyderabad Sports club for the year ended 31.03.2018.

Dr Cr

| Expenditure | Rs. | Income | Rs. |
|---|---|---|---|
| To Salaries | 7,800 | By Subscriptions | 27,200 |
| To Rent | 1,800 | By Donations | 2,000 |
| To Printing | 300 | | |
| To Insurance | 200 | | |
| To Audit Fees | 300 | | |
| To Games and sports | 1,400 | | |
| To Miscellaneous expenses | 1,800 | | |
| To Loss on sale of furniture | 1,000 | | |
| To Depreciation on Sports equipment | 2,400 | | |
| To Depreciation on furniture | 1,240 | | |
| To Excess of Income over Expenditure | 10,960 | | |
| | 29,200 | | 29,200 |

**Additional information:-**

| Particulars | 31.03.2017 | 31.03.2018 |
|---|---|---|
| Subscriptions in arrear | 1,040 | 1,080 |
| Advance Subscriptions | 400 | 600 |
| Outstanding expenses: | | |
| Rent | 200 | 320 |
| Salaries | 480 | 140 |
| Audit fees | 200 | 300 |
| Sports equipment less depreciation | 10,200 | 9,600 |
| Furniture less depreciation | 12,000 | 11,160 |
| Prepaid Insurance | --- | 60 |

Book value of Furniture sold is Rs.2,800. Entrance fee capitalized Rs.1,600. On 1st April 2017, there was no cash in hand but there is a Bank Over draft for Rs.6,000. On 31st March 2018, Cash in hand was amounted to Rs.340 and the rest was bank balance. Prepare Receipts and Payments account of the Hyderabad Sports club for the year ended 31.03.2018.

(OR)

(b) The following is the Receipts and Payments account for the year ended 31st March, 2018 of Telangana Association.

Dr Cr

| Receipts | Rs. | Payments | Rs. |
|---|---|---|---|
| To Opening Balance | | By Salaries | |
| Cash in hand | 500 | (including for 2018-19 Rs.2,000) | 12,500 |
| Cash at Bank | 20,000 | By Electric charges | 500 |
| To Subscriptions | | By Telephone charges | 1,000 |
| (including for 2018-19 Rs.1,500) | 42,500 | By Printing & Stationery | 1,500 |
| To Auditorium rent | 1,500 | By Travelling expenses | 600 |
| To Interest on Securities | 4,000 | By Meeting expenses | 1,400 |
| To Donations | 12,000 | By Rent paid | 10,000 |
| To Sundry receipts | 100 | By Books purchased | 6,000 |
| | | By Balance of Cash | 27,100 |
| | | By Balance at Bank | 20,000 |
| | 80,600 | | 80,600 |

**Further information:**

i). Opening ledger balances stood as under:-

a). Library - Rs.30,000

b). 8% Govt. Securities – Rs.60,000

c). Premises – Rs.80,000

ii). Outstanding expenses for rent Rs.600, Printing bills Rs.300

iii). Depreciate premises by 5%

iv).The association had 200 members who pay subscriptions at the rate of Rs.200 per head

You are required to prepare an Income and Expenditure Account for the year 31.03.2018 and Balance sheet at that date.

*****

R-16

Code: 2201/BL

**Faculty of Commerce**

**B.Com. I-Year, CBCS – II Semester Backlog Examinations, Dec/Jan 2019-20**

**(For All Streams of B.Com)**

**PAPER: Financial Accounting-II**

Time: 3 hours

Max Marks: 80

**విభాగం - A**

I. ఈ క్రింది ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి (5x4=20 Marks)

1. బిల్లు నవీకరణ అనగానేమి ?
2. రాహుల్ రూ. 26,000 విలువ గల సరుకును కుమార్ కు కన్ సైన్ మెంట్ పంపినాడు. పునరావృతము అయ్యే మరియు పునరావృతము కానీ ఖర్చులూ వరుసగా రూ. 5,000, రూ. 4,000. కుమార్ 3/4 వ వంతు సరుకును రూ. 35,000 కు అమ్మినాడు. అమ్మకము కానీ సరుకు విలువ లెక్కించండి.
3. మెమోరాండం ఉమ్మడి వ్యాపార ఖాతా.
4. ఒంటిపద్దు విధానానికి , జంట పద్దు విధానానికి మధ్యగల వ్యత్యాసములు.
5. సంవత్సరములో వాస్తవముగా చెల్లించిన ఖర్చులు రూ. 32500. ముందుగా చెల్లించిన మరియు చెల్లించవలసిన ఖర్చులు క్రింది విధముగా ఉన్నపుడు 2018 సంవత్సరానికి ఆదాయ వ్యయాల ఖాతాలో చూపవలసిన వాస్తవిక కనుక్కోండి.

| వివరములు | రూ. |
|---|---|
| 31.3.2017 న ముందుగా చెల్లించిన ఖర్చులు | 3,000 |
| 31.3.2018 న ముందుగా చెల్లించిన ఖర్చులు | 4,000 |
| 31.3.2017 న చెల్లించవలసిన ఖర్చులు | 4,500 |
| 31.3.2018 న చెల్లించవలసిన ఖర్చులు | 5,000 |

6. రాజన్ తన పుస్తకాలను ఒంటిపద్దు విధానములో తయారు చేస్తాడు. అతడు ఈ క్రింది సమాదారమును అందజేసినాడు.

| వివరములు | రూ. |
|---|---|
| 31.3.2017 నాటి మూలధనము | 15,200 |
| 31.3.2018 నాటి మూలధనము | 16,900 |
| ఏప్రిల్ 2017 నుంచి మార్చి2018 వరకు సొంతవాడకాలు | 4,800 |
| ఆగస్టు 1,2018 న ప్రవేశ పెట్టిన మూలధనం | 2,000 |

రాజన్ ఆర్జించిన లాభాన్ని కనుక్కోండి.

7. క్రింద ఇవ్వబడిన సమాదారం నుండి వ్యవహార నివేదికను తయారు చేసి ప్రారంభపు మూలధనాన్ని కనుక్కోండి. సరుకు రూ. 20,000; వివిధ ఋణదాతలు రూ. 30,000; ఫర్నిచర్ రూ. 60,000; యంత్రాలు రూ. 80,000; బ్యాంకు ఓవర్ డ్రాఫ్టు రూ. 10,000; ఋణగ్రస్తులు రూ. 40,000.
8. వర్తకపు బిల్లులు మరియు సర్దుబాటు బిల్లులకు మధ్యగల తేడాలు

## విభాగం - B

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి (5x12=60 Marks)

9. (a) ఏప్రిల్ 1, 2017 న నారాయణ రవికి రూ. 6,000 విలువ గల సరుకును అమ్మి, ఆ మొత్తానికి రెండు నెలల గడువుగల బిల్లును వ్రాసినాడు . రవి ఆ బిల్లుకు స్వీకృతి తెలిపి నారాయణకు పంపినాడు. గడువుతేదీన రవి బిల్లును చెల్లించడానికి తన అశక్తతను తెలిపి రూ.2,000 చెల్లిస్తానని మిగిలిన మొత్తానికి 12% వడ్డీతో మూడు నెలల కాలానికి బిల్లును వ్రాయవలసిందిగా కోరినాడు. నారాయణ ఈ ప్రతిపాదనను అంగీకరించినాడు. గడువుతేదీన కొత్త బిల్లు ఆదరణ పొందినది. ఇరు పార్టీల పుస్తకాలలో అవసరమైన చిట్టాపద్దులు వ్రాయండి.

(లేదా)

(b) జులై 1,2017 న సంగీత , సోనాలీ లు పరస్పరము డబ్బు సర్దుబాటు కోసం సంగీతా సోనాలీపై 90 రోజుల గడువుతో దర్శనబిల్లు (అనుగ్రహ దినాలు లేవు )రూ.5,000 లకు వ్రాసింది. అదే రోజున సంవత్సరానికి 7. 5% తో బ్యాంకులో డిస్కౌంట్ చేసి 2. 7. 2017 న సగం మొత్తాన్ని సోనాలికి పంపింది.

3.7.2017 న సోనాలి , సంగీత పై రూ. 2000 లకు 90 రోజుల గడువుతో దర్శనబిల్లు (అనుగ్రహ దినాలు లేవు ) ను వ్రాసింది.సోనాలి ఆ బిల్లును సంవత్సరానికి 10% తో బ్యాంకు వద్ద డిస్కౌంట్ చేసుకొని, ఆ మొత్తములో సగాన్ని అదే రోజున సంగీతకు పంపింది.

10.9.2017 న సోనాలి దివాళా తీసినాడు. అతని ఆస్థి నుంచి మొదటి మరియు తుది డివిడెండుగా కేవలం 50% మాత్రమే 25. 9. 2017 న వసూలైనది. సంగీత పుస్తకాలలో అవసరమైన చిట్టాపద్దులు వ్రాసి, సోనాలి ఖాతాను చూపండి.

10.(a) ఏప్రిల్ 1, 2017 న ఖమ్మం కు చెందిన రాజేందర్ 10,000 ల కేసుల సరుకును(వ్యయం రూ. 30000) మెదక్ కు చెందిన రాజేష్ కు అమ్మకాలపై 25% లాభం ఉండే విధంగా ప్రొఫార్మా ఇన్వాయిస్ ధర నిర్ణయించి పంపాడు. అదే రోజున రాజేందర్ రవాణాకు రూ. 2,800 చెల్లించారు. 30 సెప్టెంబరు తో అంతమయ్యే అర్థ సంవత్సరానికి రాజేష్ రూ. 1,200 ఖర్చు పెట్టారు. అయన ఇదే కాలానికి 8,000 కేసులను రూ. 32,000 లకు అమ్మినాడు. రాజేష్ కు చెల్లించే కమిషన్ అమ్మకాలపై 5%. రాజేందర్ పుస్తకాలలో చిట్టాపద్దులు వ్రాయండి.

(లేదా)

(b) ఏప్రిల్ 1,2017 న వరంగల్ కు చెందిన మహేష్ 2,000 కిలోల తేయాకును (కొనుగోలు ధర ఒక్కొక్క కిలోకు రూ.60) కన్సైన్మెంట్ పద్ధతి పై నిజామాబాద్ లోని మనో కు పంపినాడు.మహేష్ చెల్లించిన ఖర్చులు ఈ క్రింది విధంగా ఉన్నవి. రవాణా-రూ.2,000; భీమా - రూ.400; ఇతర ఖర్చులు - రూ.6,00. ఈ సంవత్సరంలో మనో చెల్లించిన ఖర్చులు ఈ క్రింది విధంగా ఉన్నవి. రవాణా - రూ.1,000; గోదాము అద్దె - రూ. 500; అమ్మకపు సిబ్బంది జీతాలు - రూ.600.

డిసెంబరు 1 న మనో 1,200 కిలోల తేయాకును అమ్మకం ధరపై 25% లాభానికి నగదుకు అమ్మినాడు. డిసెంబర్ 15న 150 కిలోల తేయాకును నాణ్యత లోపించడం వలన మనో వాపసు చేసినాడు అలాగే వాపసు చేయడానికి రవాణా ఖర్చులు రూ. 250 చెల్లించినాడు.మిగిలిన సరుకులో 200 కిలోల సరుకు పాక్షికంగా నష్టపోవడం వల్ల కొనుగోలు ధర కంటే 30% తక్కువకు విలువ కట్టడమైంది. మనో అమ్మకాలపై 5% కమిషన్ తీసుకొని తన ఖాతాను డిసెంబర్ 31 న పరిష్కరించాడు.

పై సమాచారం ఆధారంగా మహేష్ పుస్తకాలలో

a). కన్ సైన్ మెంట్ ఖాతా

b). మనో ఖాతా మరియు c). కనుసైన్మెంటు పంపిన సరుకు ఖాతా తయారు చేయండి.

11.(a) హైదరాబాద్ లోని రాజీవ్ కలకత్తాలోని కుమార్ బొంబాయికి దూది బేళ్ళను పంపి అమ్మడానికి ఉమ్మడి వ్యాపారములో ప్రవేశించినారు. రాజీవ్ రూ.30,000 ల విలువగల బేళ్ళను పంపించాడు. అలాగే రైల్వే రవాణా క్రింద రూ.1,500; వివిధ ఖర్చుల క్రింద రూ. 1,575 చెల్లించాడు. కుమార్ రూ.20,750 విలువగల బేళ్లను పంపి, రవాణా ఖర్చుల క్రింద రూ. 1,200; డాక్ చార్జీలు రూ.200; అమ్మకపు పన్నులు రూ.500; ఇతర ఖర్చులు రూ.500 చెల్లించాడు. రాజీవ్ ఉమ్మడి వ్యాపారము నిమిత్తము కుమార్ కు రూ.6,000 ఇచ్చినాడు. కుమార్ బొంబాయి లోని విజయ్ నుంచి నికర అమ్మక ప్రతిఫలము రూ.80,000 స్వీకరించినాడు. రాజీవ్ కు చెల్లించవలసిన మొత్తాన్ని కుమార్ బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించినాడు. ఇరువురి పుస్తకాలలో అవసరమైన ఖాతాలు చూపండి.

(లేదా)

(b) రమేష్ ,సురేష్ రియల్ ఎస్టేట్-లో ఉమ్మడి వ్యాపారం చేసేందుకు ఒక ఉమ్మడి బ్యాంకు ఖాతాను ప్రారంభించారు. రమేష్ రూ. 40,000, అశోక రూ. 20,000 లను బ్యాంకులో జమ చేశారు. వారు జమ చేసిన నిష్పత్తిలోనే లాభ నష్టాలను పంచుకోవాలని అంగీకరించారు. వారు ఒక 5,000 ల చదరపు గజాల ఖాళీ స్థలాన్ని రూ. 50,000 లకు కొన్నారు. ఆ స్థలాన్ని చిన్న చిన్న ప్లాట్లుగా విభజించి రూ.1,200 ల ఖర్చుతో ప్లాన్ ను తయారు చేశారు. ఆ ప్లాన్ లో రోడ్ల నిమిత్తం 20% భూమిని వదిలి మిగతా భాగాన్ని విభజించి రూ.87,500 లకు అమ్మారు.

ఖర్చులు : రిజిస్ట్రేషన్ వ్యయాలు రూ.4,000: స్టాంప్ డ్యూటీ రూ.400; ఇతర వ్యయాలు రూ. 1,000; అమ్మకాల విలువపై 2% కమిషన్ ను రమేష్ కు చెల్లించాలి.అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

12.(a) ఒక వ్యాపారస్తుడు ఒంటిపద్దు విధానాన్ని అనుసరిస్తున్నాడు. 2017-18 లో నగదు వ్యవహారాలు క్రింది విధంగా ఉన్నవి.

| వివరములు | రూ. |
|---|---|
| ఋణగ్రస్తుల నుంచి వసూళ్ళు | 64000 |
| 1.10.2017 న తెచ్చిన అదనపు మూలధనం | 8000 |
| 1.7.2017 న సంవత్సరానికి 16% చొప్పున రాహుల్ నుండి అప్పు | 10500 |
| ఋణదాతలకు చెల్లింపు | 57700 |
| సాధారణ ఖర్చులు | 3900 |
| జీతాలు | 3000 |
| సొంత వాడకాలు | 4000 |
| బ్యాంకులో జమ చేసిన నగదు | 50000 |
| బ్యాంకు నుంచి తీసిన నగదు | 36000 |

1.4.2017 నాటి నిల్వలు:-

ఋణగ్రస్తులు రూ.15,300 ఋణదాతలు రూ. 11,500 సరుకు రూ. 21,800

ఓవర్ డ్రాఫ్ట్ రూ. 8,000 భవనాలు రూ. 42,500 నగదు నిల్వ రూ. 600

31.3.2018 నాటి నిల్వలు :-

ఋణగ్రస్తులు రూ. 16,000 ఋణదాతలు రూ. 11,000 సరుకు రూ. 26,000

భవనాలపై తరుగుదల 5%, అప్పుపై వడ్డీని ఏర్పరచండి . మార్చి31, 2018 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు , లాభ నష్టాల ఖాతాను , ఆ తేదీన ఆస్థి అప్పుల పట్టికను తయారు చేయండి.

(లేదా)

(b) ఒంటిపద్దు విధానములో పుస్తకాలను నిర్వహించే ఒక చిల్లర వర్తకుడు క్రింద సమాచారమును అందజేసినాడు.నాటి లాభనష్టాల నివేదిక మరియు రివైజ్డ్ వ్యవహార నివేదికను తయారు చేయండి.

| వివరములు | 1.4.2017 | 31.3.2018 |
|---|---|---|
| సరుకు | 16,700 | 18,500 |
| ఋణదాతలు | 15,400 | 14,000 |
| ఋణగ్రస్తులు | 11,200 | 10,500 |
| నగదు | 250 | 1,200 |
| బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ | 20,200 | 19,400 |
| వసూలు బిల్లులు | 15,050 | 14,200 |
| ఫర్నిచర్ | 1,500 | 1,500 |
| యంత్రాలు | 1,900 | 1,900 |

ఆ సంవత్సరం లో సొంతవాడకాలు రూ. 2,600; ఫర్నిచర్ పై 10% తరుగుదల లెక్కించవలెను ; యంత్రాల నుండి రూ. 300 లను తరుగుదలగా తీసివేయవలెను. ఋణగ్రస్తులలో రూ. 500 లను రానిబాకీలుగా తీసివేసి ఋణగ్రస్తులపై 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయవలెను.

13.(a) 31.03.2018 తో అంతమయ్యే కాలానికి హైదరాబాద్ స్పోర్ట్స్ క్లబ్ వారి ఆదాయ వ్యయాల ఖాతా దిగువ ఇవ్వబడినది.

| Dr | | | Cr |
|---|---|---|---|
| వివరములు | రూ. | వివరములు | రూ. |
| To జీతాలు | 7,800 | By చందాలు | 27,200 |
| To అద్దె | 1,800 | By విరాళాలు | 2,000 |
| To ప్రింటింగ్ | 300 | | |
| To భీమా | 200 | | |
| To ఆడిట్ ఫీజు | 300 | | |

| | | | |
|---|---|---|---|
| To గేమ్స్, స్టోర్స్ | 1,400 | | |
| To వివిధ ఖర్చులు | 1,800 | | |
| To ఫర్నిచర్ అమ్మకంలో నష్టం | 1,000 | | |
| To స్టోర్స్ పరికరాలపై తరుగుదల | 2,400 | | |
| To ఫర్నిచర్ పై తరుగుదల | 1,240 | | |
| To మిగులు | 10,960 | | |
| | 29,200 | | 29,200 |

**ఆదనపు సమాచారం :-**

| వివరములు | 31.3.2017 | 313.2018 |
|---|---|---|
| రావలసిన చందాలు | 1,040 | 1,080 |
| ముందుగా వచ్చిన చందాలు | 400 | 600 |
| చెల్లించవలసిన ఖర్చులు : | | |
| అద్దె | 200 | 320 |
| జీతాలు | 480 | 140 |
| ఆడిట్ ఫీజు | 200 | 300 |
| స్టోర్స్, పరికరాలు తరుగుదల తీసిన తరువాత | 10,000 | 9,600 |
| ఫర్నిచర్ తరుగుదల తీసిన తరువాత | 12,000 | 11,160 |
| ముందుగా చెల్లించిన భీమా | - | 60 |

అమ్మిన ఫర్నిచర్ పుస్తకపు విలువ రూ. 2,800. మూలధనీకరించిన ప్రవేశ రుసుము రూ . 1,600. ఏప్రిల్ 1, 2017 న చేతిలో నగదు లేదు కానీ బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ రూ. 6000. మార్చి 31, 2018 న చేతిలో నగదు రూ. 340, మిగిలినది బ్యాంకు నిల్వ. 31.3.2018 తో అంతమయ్యే కాలానికి వసూళ్లు చెల్లింపుల ఖాతా ను తయారు చేయండి.

(లేదా)

(b) ఈ క్రింది వసూళ్లు చెల్లింపుల ఖాతా 31 మార్చి, 2018 నాటి తెలంగాణ అసోసియేషన్ వారిది :

| వసూళ్లు | రూ. | చెల్లింపులు | రూ. |
|---|---|---|---|
| To ప్రారంభ నిల్వ : | | By జీతాలు (2018-19 కు సంబంధించిన రూ. 2000 లతో సహా ) | 12,500 |
| చేతిలో నగదు | 500 | By ఎలక్ట్రిక్ ఛార్జీలు | 500 |
| బ్యాంకులో నగదు | 20,000 | By టెలిఫోన్ ఛార్జీలు | 1,000 |
| To చందాలు (2018-19 కు సంబంధించిన రూ. 1500 లతో సహా) | 42,500 | By ముద్రణ స్టేషనరీ | 1,500 |

| | | | |
|---|---|---|---|
| To ఆడిటోరియమ్ అద్దె | 1,500 | By ప్రయాణం ఖర్చులు | 600 |
| To సెక్యూరిటీలపై వడ్డీ | 4,000 | By సమావేశ ఖర్చులు | 1,400 |
| To విరాళాలు | 12,000 | By చెల్లించిన అద్దె | 10,000 |
| To వివిధ వసూళ్లు | 100 | By కొనుగోలు చేసిన పుస్తకాలు | 6,000 |
| | | By నగదు నిల్వ | 27,100 |
| | | By బ్యాంకు నిల్వ | 20,000 |
| | 80,600 | | 80,600 |

**ఇతర సమాచారం:-**

i). ప్రారంభ ఆవర్గా నిల్వలు :

a). లైబ్రరీ - రూ. 30000/-

b). 8% ప్రభుత్వ సెక్యూరిటీలు - రూ. 60000/-

c). ఆవరణలు - రూ. 80000/-

ii). చెల్లించవలసిన ఖర్చులు : అద్దె -రూ. 600; ముద్రణ బిల్లులు - రూ. 300

iii). ఆవరణలపై తరుగుదల 5%

iv). అసోసియేషన్ లో 200 సభ్యులున్నారు. ఒక్కొక్కరు రూ. 200 చందా చెల్లిస్తారు.

31.3.2018 తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ వ్యయాల ఖాతా , అదే తేదీ నాటి ఆస్థి ,అప్పుల పట్టి తయారు చేయండి.

*****